# డల్లాస్‌లో 'సర్వం సాయిమయం'



డల్లాస్: ఉత్తర అమెరికా తెలుగు సంఘం(తానా) ఆధ్వర్యంలో షిర్డీ సాయిబాబా చరిత్రను తెలుపుతూ ప్రదర్శించిన 'సర్వం సాయిమయం' కూచిపూడి నృత్య రూపకం ప్రేక్షకులను అలరించింది. డల్లాస్‌లోని ఐన్‌మన్ సెంటర్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో సాయి భక్తులు పాల్గొన్నారు. పద్మశ్రీ డాక్టర్ శోభానాయుడు పర్యవేక్షణలో కళాకారుల ప్రదర్శనలు ఆద్యంతం ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. రిచర్డ్‌సన్ మేయర్ గారీ స్లాగెల్, తానా ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ ప్రసాద్ తోటకూర, కోశాధికారి రామ్ యలమంచిలి, డాక్టర్ రాఘవేంద్ర ప్రసాద్, డాక్టర్ శోభానాయుడు గోపాల్ పొంగల్, శ్రీలత, లక్ష్మీబాబు, డాక్టర్ రాజేష్ అడుసుమిల్లి, జ్యోతి చింతలపూడి, రామ్‌కీ చేబ్రోలు, వసంత్‌సూరి, రాజేశ్వరి ఉదయగిరి, తదితరులు పాల్గొన్నారు. నాట్యాంజలి కూచిపూడి డ్యాన్స్ స్కూల్ వారి సహకారంతో కార్యక్రమం నిర్వహించారు.





